ప్రజాశక్తి
గురువారం 19 డిసెంబర్ 2024
8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

వరి రైతుల్లో దడ



- అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో మార్పులు
- 15,600 ఎకరాల్లో పనలపై వరి
- వర్షపు జల్లులకు తడిసిన పనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమైంది. మంగళవారం మధ్యాహ్నం, రాత్రి వేళల్లో స్వల్పంగా వర్షపు జల్లులు కురిశాయి. తడిచిన వరి పనలు ఎండేందుకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గుతుందని, కనీస మద్దతు ధరలో కోత పడుతుందని ఆందోళన చెందుతున్నారు. మరోపక్క యంత్రాలతో నూర్చిన ధాన్యం మిల్లర్లు అడిగిన ధరకు రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. గతేడాది డిసెంబర్ ఐదో తేదీన వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 1 లక్ష 20 వేల ఎకరాల్లోని వరి పంట దెబ్బతింది. సాధారణ పద్ధతుల్లో కోత కోసిన పంటే ఎక్కువగా దెబ్బతింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు యంత్రాలతో కోస్తున్నారు. కృష్ణాజిల్లాలో 3,74,895 ఎకరాల్లో వరి సాగయింది. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 17 వరకు 32 రోజుల వ్యవధిలో యంత్రాలతో నూర్చిన 1,16,982 ఎకరాల్లోని 2,92,456.32 మెట్రిక్ టన్నులు ధాన్యం ప్రభుత్వం సేకరించింది. తాజాగా మరో 20 వేల ఎకరాల్లో కోత కోసిన ధాన్యం ఆరబెట్టి ఉంది. ఈ ధాన్యాన్ని హడావుడిగా రైతులు మిల్లులకు తరలిస్తున్నారు. 75 కిలోల బస్తాకు రూ. 1740 మద్దతు ధర నిర్ణయించగా మిల్లర్లు రూ. 1450 నుంచి 1500కు కొంటున్నారు. ధాన్యం ఆరబెట్టే అవకాశం లేకపోవడంతో బస్తాకు రూ. 240 నుంచి 290 వరకు తగ్గించి అమ్ముకోవాల్సి వస్తోంది. మరో 15600 ఎకరాల్లో వరి సాధారణ పద్ధతుల్లో కోతలు కోశారు. ఈ పనలను వారం రోజులు ఆరబెట్టిన తర్వాత కట్టి కుప్పలు వేస్తారు. తేమ ఆరకుండా కుప్పలు వేస్తే ధాన్యం రంగు మారిపోతుంది. ఈ పరిస్థితుల్లో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. జల్లులకు పనలు తడుస్తున్నాయి. తడిచిన పనల్లో తేమ సకాలంలో ఆరకుంటే వరి కంకులు మొలకలొచ్చే ప్రమాదం ఉంది. ఇలా మొలకలొచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొనడానికి అంగీకరించరు. రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఒక్కో సందర్భంలో పెట్టుబడులు నష్టపోవాల్సి వస్తోంది. ఈ పరిస్తితుల్లో మారిన వాతావరణం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.



సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ బాలాజీ

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కంకిపాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణాజిల్లా పర్యటన దృష్ట్యా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ శుక్రవారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం గంగూరు గ్రామంలో సిఎం పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడంలో భాగంగా రైతు సేవా కేంద్రం, సమీపంలోని వెంకటాద్రి ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్, అనంతరం గంగూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను శాసనసభ్యులు బోడే ప్రసాద్‌తో కలిసి క్షేత్రస్థాయిలో బుధవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వివిధ శాఖల అధికారులతో రైతు సేవా కేంద్రంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుతున్న సదుపాయాలను, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను సిఎం తెలుసుకుంటారన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న వెంకటాద్రి రైస్‌మిల్లులో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలిస్తారన్నారు. అనంతరం గంగూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు అన్ని శాఖల (మిగతా 2లో)



పివిపి మాల్‌లో స్టాల్‌ను ప్రారంభిస్తున్న నాబార్డు సిజిఎం గోపాల్

స్టాల్ ఇన్ మాల్‌తో ఉపాధి అవకాశాలు

నాబార్డు సిజిఎం ఎంఆర్ గోపాల్

ప్రజాశక్తి-విజయవాడ

స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్త కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రైవేట్ షాపింగ్ మాల్స్‌లో స్టాల్ ఇన్ మాల్స్ నిర్వహిస్తున్నామని నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్ తెలిపారు. నాబార్డు ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ పివిపి మాల్లో ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా గతేడాది నిర్వహించిన చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండల ప్రదర్శన అమ్మకాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనలో హ్యాండ్లూమ్ వస్త్రాలు, ఆర్టిఫీషియల్ జ్యుయలరీ, కొండపల్లి బొమ్మలు, వెంకటగిరి పట్టు చీరలు, నేత వస్త్రాలు వంటివి ఏర్పాటు చేశామన్నారు. స్వయం సహాయక బృందాల మహిళలకు, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ అందించేందుకు నాబార్డ్ సంస్థ సిద్ధంగా ఉందని, 30 మందికి పైబడి బృందంగా ఏర్పడి ముందుకు వస్తే వారు ఎంచుకున్న రంగంపై శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేస్తం సంస్థ (మిగతా 2లో)

కేసుల పరిష్కారంలో 'కృష్ణా'కు మూడో స్థానం

ఎస్‌పి, పోలీస్ సిబ్బందిని అభినందించిన డిజిపి



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 4,436 కేసులను పరిష్కరించి కృష్ణాజిల్లాను తృతీయ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బుధవారం మంగళగిరి డిజిపి కార్యాలయంలో జరిగిన 'అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్' కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావును డిజిపి ద్వారక తిరుమలరావు ప్రత్యేకంగా అభినందించారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులతో మాట్లాడి, ఇరువర్గాల అంగీకారంతో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసిన కృష్ణాజిల్లా పోలీసులను అభినందించారు. అలాగే ఇందుకు కృషి చేసిన కంకిపాడు ఎస్ఐ డి.సందీప్, పెడన ఎస్ఐ జి.సత్యనారాయణ, నాగాయలంక హెడ్ కానిస్టేబుల్ కె.సుబ్బారావు, గుడివాడ ఒకటవ పట్టణ కానిస్టేబుల్ పి.రాంబాబు, బంటుమిల్లి కానిస్టేబుల్ ఎబి శివాజీ లకు అవార్డు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

భవానీ దీక్ష విరమణలకు ఏర్పాట్లు ముమ్మరం

- ఈ నెల 21 నుంచి 25 వరకు నిర్వహణ
- రోజుకు లక్ష మంది వస్తారని అంచనా
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



క్యూలైన్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే భవానీ దీక్ష విరమణలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అమ్మవారి దర్శనం త్వరగా కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. భవానీ దీక్షల విరమణ కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబుతో కలిసి బుధవారం కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వరకు నిర్వహించే భవానీ దీక్ష విరమణలకు రోజుకు సుమారు లక్ష మంది భవానీలు అమ్మవారిని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన తరహాలో భవానీ దీక్షా విరమణల కార్యక్రమాన్ని కూడా విజయవంతం (మిగతా 2లో)

ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నగరంలో వివిధ ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వివిధ షాపులను, వ్యాపార సంస్థలను తనిఖీ చేసి వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని వినియోగించవద్దని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పర్యావరణహిత వస్తువులనే వాడాలని అన్నారు. ముఖ్యంగా వ్యాపారస్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని, జరిమానా విధిస్తారని తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

స్టాల్ ఇన్ మాల్‌తో ఉపాధి అవకాశాలు

సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో గతేడాది విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనను నిర్వహించడం జరిగిందన్నారు. ఒక్కో ప్రదర్శన 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ఒక్కొక్క కళాకారుడు, చేతివృత్తిదారుడికి 15 రోజుల పాటు ప్రదర్శన అమ్మకాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఎజియం మిలింద్ చౌసాల్కర్, నేస్తం సంస్థ డైరెక్టర్ కె.నందిని, ప్రతినిధులు ఎ.విక్రమ్, వై.గోపి తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో రోడ్లు గుంతలు లేకుండా సవ్యంగా ఉండేలా సరిచేయాలని, హెలీప్యాడ్ ఏర్పాట్లు చూడాలని పంచాయతీరాజ్, ఆర్అండ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, రెవెన్యూ డివిజనల్ అధికారి షారోన్, డీఎస్ఓ పార్వతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

భవానీ దీక్ష విరమణలకు ఏర్పాట్లు ముమ్మరం

చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయర్ మ్యాట్లు, తాగునీరు సరఫరా వంటి ఏర్పాట్లు చేశామన్నారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా యాత్రికులకు నిరంతరం సూచనలు, సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అవసరమైనన్ని తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. ఆలయం చుట్టుపక్కల మాత్రమే కాకుండా నగరానికి వచ్చే వివిధ రహదారుల వెంబడి వైద్య శిబిరాలతో పాటు విశ్రాంతి ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం మూడు హోంగుండాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సిపి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ యాత్రికుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. క్యూ లైన్ల ఏర్పాట్లు, వెయింటిగ్ హాళ్లు, పార్కింగ్ స్థలాలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల పంపిణీ వంటి వివరాలు యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్ని ముఖ్య ప్రాంతాల్లో సీసీ టీవీలను ఏర్పాటు చేశామన్నారు. ఆలయ ఈవో కేఎస్ రామరావు మట్లాడుతూ సీతమ్మవారి పాదాలు, పున్నమి ఘాట్, భవానీ ఘాట్ వద్ద మొత్తం 800 వరకు షవర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని లడ్డూ ప్రసాదానికి కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డివో చైతన్య, ఆలయ ఈఈలు కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ప్రత్యేక యాప్

భవానీ దీక్షా విరమణలకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం దుర్గగుడి ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమన్వయ శాఖల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబుతో కలిసి యాప్‌ను పరిశీలించారు. ఈ మొబైల్ యాప్‌ను యాత్రికులు గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దర్శనాల బుకింగ్, దర్శనాల సమయం, ప్రసాదం కౌంటర్లు, పూజా విధానాలు, అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలు, పార్కింగ్ ప్రాంతాల్లో రద్దీ, ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్, ఫిర్యాదుల నమోదు, అత్యవసర ఫోన్ నంబర్లు, ప్రత్యేక కార్యక్రమాల వివరాల సమాచారం యాప్‌లో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల ద్వారా భూ వివాదాలు సమస్యలను పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులలోను సహించబోనని అధికారులు సిబ్బంది ఆలోచన ధోరణిలను మార్చుకొని అంకితభావాన్ని ఆచరణాలలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రెవిన్యూ సదస్సుల ద్వారా చేపట్టిన అర్జీల పరిష్కారంపై బుధవారం కలెక్టర్ లక్ష్మీశ, రెవిన్యూ డివిజనల్ అధికారులు మండల తహాశీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో రెవిన్యూ సమస్యల పరిష్కారంపై తహాశీల్దార్లు చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ప్రతి అర్జిపై శ్రద్ధ పెట్టాలన్నారు. తహాశీల్దార్లు, ఆర్డీవోలు అర్జీలను వీలున్నంతవరకు పరిష్కారించాలని పరిష్కారం వారి పరిధిలో లేకుంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారంలో కప్పిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకూ, కోర్టుకేసులకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు వివరించి, ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పునఃపరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశ షెడ్యూల్ ప్రకారం తహాశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్,



వీఆర్‌వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయ శాఖల అధికారులు సదస్సులకు హాజరై సవిరించిన అర్జీలకు సమస్యలను సాధ్యమైనంతవరకు అదేరోజు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వారంలో హౌస్‌హోల్డ్ సర్వే పూర్తి చేయాలి

జిల్లాలో చేపట్టిన హౌస్ హెూల్డ్ సర్వేను వారం రోజుల్లో పూర్ చేసి పౌరుల మిస్సింగ్ డేటాను గృహ డేటాబేస్ లో చేర్చాలని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది హాజరును తప్పక నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న హౌస్ హెూల్డ్ సర్వే ప్రగతిపై బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి మండల అభివద్ధి అధికారులు గ్రామ వార్డు సచివాలయ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పౌరునికి సంబంధించిన సమగ్ర సమాచారం గృహ డేటాబేస్ లో పొందుపరచేందుకు హౌస్ హెూల్డ్ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. దారిద్యరేఖకు దిగువున ఉన్నవారు సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నవారు డేటాబేస్‌లో నమోదు చేయబడ్డారని ఉద్యోగస్తులు వ్యాపార రంగానికి చెందిన వారు దారిద్ర్యరేఖకు పైబడినవారు సంక్షేమ పథకాలు అర్హులంకామనే ఉద్దేశంతో వారి వివరాలను మ్యాపింగ్ చేసుకోలేదన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వారి పరిదిలోని ప్రతిఇంటిని సందర్శించి కుటుంబ యజమానితో పాటు సభ్యుల వివరాలను సేకరించి నమోదుకాని వారి డేటాను పొందుపరచాలన్నారు. ప్రతిఇంటికి జియో కో ఆర్డినేటర్ల అవసరం ఉందని పౌరులకు సేవలందించేందుకు జియో టాగింగ్ తప్పనిసరని జిల్లాలో 7,28,383 గృహాలకు 6,91,627 గృహాలు జియో టాగింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 36,756 జియో టాగింగ్ చేయాలన్నారు. అర్హతకలిగిన లబ్దిదారులకు సామజిక ప్రయోజనాలను అందించేలా వారి ఆధార్‌ను బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ తప్పనిసరిగా హాజరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

వృద్ధులు, వికలాంగుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా వయో వృద్ధులు, వికలాంగుల స్నేహశీల జిల్లాగా గుర్తింపు తీసుకొచ్చేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషి చేయాలని, వారి సంక్షేమానికి సంబంధించిన చట్టాల అమల్లో ఆత్మీయత వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి సంబంధించి జిల్లాస్థాయి కమిటీల సమావేశాలు జరిగాయి. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై సమావేశాల్లో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధులకు ఉపయోగపడేలా ర్యాంపులు వంటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అదే విధంగా విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసర్ (జీఆర్‌వో)లను నియమించుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో ఉచితంగా ఆరోగ్య సేవలు పొందడంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన హై పవర్డ్ మానిటరింగ్ కమిటీ సమర్థవంతంగా పనిచేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు తమ కాళ్లపై తాము నిలబడేలా స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007, వయోవద్ధుల సంక్షేమ కార్యక్రమాల అమల్లో అధికారులు మానవతతో చేయందించాలని కలెక్టర్ సూచించారు. చాలా వరకు సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు అవకాశముంటుందని.. అదేవిధంగా వయోవద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ విషయంలో సబ్ డివిజనల్ అధికారులు కీలక భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. సమాజంలో వద్ధులు గౌరవప్రదంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు అనువైన వాతావరణం కల్పించేందుకు అందరం సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎల్ఎస్ఏ సెక్రటరీ రామకృష్ణ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవద్ధుల సంక్షేమ శాఖ అధికారి వాడ్రేవు కామరాజు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు కె.చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'నమో అదాని.. కరెంటు కహాని' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి: విద్యుత్ ఒప్పందాల్లో వేలాది కోట్ల రూపాయలు కొల్లగొట్టిన బడా పెట్టుబడి దారుడు ఆదానికి ప్రధానమంత్రి మోడీ కొమ్ముగాయటం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్లో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ తీసుకొచ్చిన 'నమో అదాని..కరెంటు కహాని' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆదాని అవినీతిలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మిలాకత్ అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుషిమాత్ అయ్యారని ఎద్దేవా చేశారు. ఆదానీ నీకుంభకోణం పై దేశ విదేశాలో ప్రభుత్వాలు స్పందిస్తున్న రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీన్నిబట్టి ప్రభుత్వాలు మారిన విధానాలు ఒకటేనని స్పష్టమవుతుందని చెప్పారు. ఆదానితీసుకొస్తున్న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసుకున్న ఒప్పందాల్లో భాగ ంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.1850 కోట్లు ప్రజలపై భారం వేయడాన్ని నిరసించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టే కరుణాకర్ రావు, ఎస్ గిరిజ, శ్రీనివాసరెడ్డి, కే బాబురావు పాల్గొన్నారు.

ఆరోగ్య భారత్ లక్ష్యం కావాలి

- కెయు రెక్టర్ ఆచార్య బసవేశ్వరరావు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఆరోగ్యకరమైన భారతదేశం నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అందులో అందరం భాగస్వామ్యం కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు పిలుపునిచ్చారు. ఫిట్ ఇండియా వారోత్సవాలలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఫిట్ ఇండియా వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి యువత ఆయువుపట్టు అని యువత ఆరోగ్యంగా వుంటేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. అనంతరం వాక్ థాన్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎం. శ్రావణి, సహాయ ఆచార్యులు డా. ఎల్ సుశీల, ప్రోగ్రామ్ అధికారులు డా. స్వరూపా, డా. శేషా రెడ్డి, డా. కవిత, గోపి పాల్గొన్నారు.

వీనస్ రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి-గన్నవరం : పట్టణంలోని వీనస్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రభుత్వం నిధులు పది లక్షల కేటాయించడంతో కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టారు. ఇటీవల ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. ఈ రోడ్డుపై గత 20 సంవత్సరాలుగా మరమ్మతులు చేయకపోవడంతో తారురోడ్డంతా పూర్తిగా ధ్వంసం అయింది. గోతులు పడిన రోడ్డుపై ప్రయాణం చేస్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు రోడ్డంతా ఆక్రమణలకు గురవడంతో ప్రయాణం చేయలేని పరిస్థితి వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం నిధులు కేటాయించడంతో రోడ్డు పనులు చేపట్టారు. ప్రొక్లైన్తో రోడ్డంతా కులగదీస్తున్నారు. చాలా కాలం తర్వాత ఈ రోడ్డుకు మోక్షం లభించిందని అంటున్నారు.



పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-నాగాయలంక : పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని నంగేగడ్డ, పర్రచివర, గణపేశ్వరం నిర్వహించారు. వ్యవసాయ శాఖాధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల దష్ట్యా ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి ఎ. సంజీవ్ కుమార్, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం గ్రామ రెవెన్యూ సహా యకుల సంఘం నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరత్నం మాట్లాడుతూ.. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన వారికి వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నామని అందువల్ల ఒత్తిడి తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎం. పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షురాలుగా మేడూరి. జోస్పిన్, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రామకష్ణ, కోశాధికారి గా అనూష, సలహాదారులుగా పులిపాక. ప్రసన్నరావు, సత్తెనపల్లి. సుజాత ఎన్నికయ్యారు. కమిటీ మెంబర్లుగా ముచ్చింతల గీత, చిక్కవరపు అనితరావు, మతంగి. దుస్సారాణి, కందుల సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సదరు ఎన్నికైన సభ్యులు అందరూ కలిసి గన్నవరం మండల తహసిల్దార్ వెంకట శివయ్యను కలిశారు. నూతన కమిటీకి ఆయన అభినందనలు చెప్పారు.



వీఆర్ఏల సంఘ నాయకులను అభినందిస్తున్న తహసిల్దార్

నీటి సంఘాల అధ్యక్షులకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలను పటిష్ట పరచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో నంది వాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకుడు చాట్రగడ్డ రవి, జనసేన పార్టీ జిల్లా నాయకులు పేర్ని జగన్, పెదపారుపూడి మండలం పాములపాడు డి.సీ చైర్మన్ యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ చంద్రశేఖరరావు, నందివాడ మండలం పోలుకొండ డి.సి చైర్మన్ బొమ్మన బోయిన ఏసుబాబు, వైస్ చైర్మన్ నంబూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** నూతనంగా ఎన్నికైన నీటి సంఘాలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. బుధవారం నాగాయలంక నీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ నూతన అధ్యక్షుడు బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు(చినబాబు) అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్లను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తమ పరిధిలోని రైతులందరికీ సాగునీరు సక్రమంగా అందించి రైతుల మన్ననులు పొందాలన్నారు. నాగాలంక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, పారిశ్రామికవేత్త గడ్డిపాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ తలసిల వెంకట నరసింహారావు(నాని) పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కౌతరం ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలోని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ గా ఎంపికైన మళ్లీ పెద్ది సుబ్రహ్మణ్యాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులకు సాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పరసా పోతురాజు, సాగునీటి సంఘం నూతన కార్యవర్గం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** సాగునీటి సంఘాలకు ఎన్నికైన టిడిపి నేతలు సాగునీటి సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కోడూరు మండల పరిధిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లుగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ నాయకులను సత్కరించి పూలదండలు వేసి అభినందించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు



ఎన్నికైన నీటి సంఘాల నాయకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

విదార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంట పంచాయతీ పరిధి వెంకటాపురంలో పదవ తరగతి చదువుతున్న పోలన గీత మాధురి(15) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉయ్యూరు పట్టణ ఎస్సై విశ్వనాథ్ వివరాల ప్రకారం వెంకటాపురంలో నివసించే పోలన శ్రీనివాసరావు కుమార్తె గీతమాధురి ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భోజనానికి పాఠశాల నుండి వచ్చిన ఆమె ఇంటిలో ఎవరులేని సయంలో వంటగదిలో చీరతో ఉరివేసుకు మృతిచెందింది. మతురాలి తల్లి విజయవాడలో బట్టలషాపులో పనిచేసేందుకు వెళ్లగా, తండ్రి కూలి పనికి వెళ్లాడు. ఈక్రమంలో సాయంత్రం ఇంటికి వచ్చిన ఆయనకు కుమార్తె వం టగదిలో ఉరివేసుకుని వేలాడుతూ కన్పించింది, చుట్టుపక్కల వారి సాయంతో కిం దకు దించగా అప్పటికే మతిచెందింది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేర కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రైలు కింద పడి వృద్ధురాలు మృతి



ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు-నిడమానూరు రైల్వే స్టేషన్ల మధ్యలోని విజయవాడ రూరల్ మండలం కార్మిక నగర్ - ప్రసాదంపాడు పంచాయతీ పరిధిలో గుర్తు తెలియని రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 65 సంవత్సరాలు వయసు కలిగి ఉంటాయన్నారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు గుడివాడ రైల్వే ఎస్సై సెల్ నెంబర్ 9440627570కు సమాచారం అందించాలన్నారు.

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి



ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత పార్లమెంటులో రాజ్యాంగ ఉత్సవాలు జరుపుకుం టున్న సదస్సులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ప్రస్తావించిన ప్రతిపక్షాలను అంబేద్కర్ పేరును ఎంపీలు ఎక్కువసార్లు స్మరించడానికి హెూంమంత్రి అమిత్ షా వ్యతిరేకించడంతో పాటు అందుకు బదులుగా రామనామ జపం చేస్తే మోక్షం లభిస్తుందని అనడం సిగ్గుచేటని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్ విమర్శించారు. అమీషా రాజ్యాంగ పదవిలో ఉండి అనవలసిన మాటలు కాదని, మొదట నుంచి బిజెపి భారత రాజ్యాంగానికి వ్యతిరేకమనే మేధావుల అభిప్రాయం నేడు పార్లమెంటులో నిరూపణ అయిందన్నారు. బిజెపి మత రాజకీయాల పార్టీ అని ఉన్న పేరుని మరోసారి పార్లమెంట్ సాక్షిగా రుజువు చేసిన అమిత్ షా ఆ పదవుల్లో కొనసాగడానికి అనర్హులని, అందుకు భేషరతుగా క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 28,29 తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను ముఖ్యఅతిథిగా హాజరు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆహ్వానిస్తూ ఈ మేరకు బుధవారం మంగళగిరి క్యాంప్ కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పవన్ కళ్యాణ్ను ఘనంగా సత్కరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ సమస్యల గురించి వివరించారు.

సంక్రాంతి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 8,9,10, తేదీలలో మచిలీపట్నం హిందూ కళాశాలలో జరిగే సంక్రాంతి ఉత్సవాల పోస్టర్లను బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద ఎందుకు ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు మండలి వెంకట్రాం చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రతినిధులు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి ఉత్సవాలు తెలుగు సంస్కృతికి ప్రతీక అన్నారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు త్రీ కే రన్ ఏర్పాటు చేశామని, దీనితోపాటు కళాశాలలో కబడ్డీ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ బాలాజీ వేర్నాల తెలిపారు. ఫౌండేషన్ సభ్యురాలు మానస వీర్నాల మాట్లాడుతూ మూడు విభాగాల్లో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 4వ తేదీ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ వ్యాసరచన క్విజ్ జనవరి ఐదో తేదీన చదరంగం పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలలో త్రీ కే రన్లో విజయం సాధించిన వారికి 25 మందికి 5000 చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, వీర్నాల సాయి కష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవాసంస్థ వారిచే భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న కళా ఉత్సవాల్లో జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ అభినందనీయమని గుడివాడ ఉప విద్యాశాఖాధికారి పద్మారాణి పేర్కొన్నారు. బాలరంగ్లో ధింసానృత్యంతో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి పొందిన ఆంధ్రనలంద మున్సిపల్ ఉన్నత విద్యార్థినీ విద్యార్థులకు డివైఈవో పద్మారాణి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన ఆంధ్రనలంద ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను బహుమతులు అందజేసిన పుట్టి నాగలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పుట్టి భారతి, డిసిసిబి సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్, పల్లెబాట సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మీ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



20న కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పి బి సిద్ధార్థా కాలేజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 20న రాష్ట్రస్థాయి పిజి.కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల సమ్మేళనం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్‌బాబు తెలిపారు. మొఘల్ రాజపురంలోని కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో పి.జి కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజెంటేషన్, కోడింగ్ అండ్ డీకోడింగ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో వంటి సాంకేతిక అంశాలతో పాటు మిస్టర్ అండ్ మిస్ విభావా, ఈ-వేస్ట్ మానేజ్మెంట్, వీడియోగ్రఫీ, గ్రూప్ డాన్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఎంసిఎ, ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్, ఎం.టెక్ కంప్యూటర్ సైన్స్, పి.జి కంప్యూటర్ సైన్స్ చదుతున్న విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొనవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్, సి.జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, విభావా-24 కన్వీనర్ బి.రోజా ప్రిసిల్లా, అధ్యాపకులు, పి.జి.కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు సత్కారం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర నూతన వక్ఫ్ బోర్డ్‌కు చైర్మన్‌గా ఎన్నుకోబడిన నెల్లూరు మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్‌ను వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర కార్యాల యంలో ఫతావుల్లా బుధవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫతావుల్లా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డుకు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ లాంటి మంచి వ్యక్తిని నియమించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిములకు ఇచ్చిన ఒక వరమని అన్నారు. బడా బాబుల కబంధ హస్తాల నుంచి వక్ఫ్ భూములను వెలికి తీయాలని, తద్వారా ముస్లిం పేద ప్రజానీకానికి లాభం చేకూరేలా అబ్దుల్ అజీజ్ అడుగులు వేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభుత్వ హయాంలో కొన్ని వందల మస్జిద్, దర్గా కమిటీలు పెండింగ్‌లో ఉన్నాయని, అటువంటి పెండింగ్‌లో ఉన్న కమిటీలను నిజాయితీపరులు, సేవా తత్పరులతో పూర్తి చేయాలని కోరారు.

హుండీ ఆదాయం రూ. 3.68 కోట్లు



హుండీలను లెక్కిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి మహామండపం ఆరో అంతస్తులో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నగదు రూ.3,68,90,834లు, బంగారం: 560 గ్రాములు, వెండి: 9 కేజీల 30 గ్రాములు యాత్రి కులు సమర్పించారు. విదేశీ కరెన్సీ ద్వారా : యుఎస్‌ఏ- 519 డాలర్లు, ఆస్ట్రేలియా - 80 డాలర్లు, కువైట్ - 1 దినార్, ఖతార్ - 204 రియాల్స్, యుఏఇ - 165 దిర్హామ్స్, మలేషియా - 516 రింగేట్లు, సౌదీ అరేబియా - 130 రియాల్స్, కెనెడా - 60 డాలర్లు, ఒమాన్ - 1700 బైంసా, 1 రియాళ్, సింగపూర్ - 916 డాలర్లు. మాల్దీవులు -55 రూపియాలు సమర్పించారు. ఆన్‌లైన్ ఈ-హుండీ సదుపాయం ద్వారా దేవస్థానానికి వచ్చిన మొత్తం రూ.1,16,429లు. బుధవారం హుండీ లెక్కింపులో ఆలయ డీప్యూటీ ఇఒ ఎమ్.రత్న రాజు, దేవాదాయ శాఖ అధికారులు, ఎఇఒలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవాదారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు దహనం



ప్రజాశక్తి - ఏ.కొండూరు : ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో వినియోగదారులు బుధవారం బిల్లును దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పాలెం ఆనందరావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పి ఇప్పుడు ఆరు నెలలు గడవకముందే రూ. 18 వేల కోట్లు ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించిన కూటమి ప్రభు త్వం ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇది రైతాంగాన్ని ప్రజలను మోసం చేయటమేనని ఆనందరావు అన్నారు. పెంచిన సర్దుబాటు ఛార్జీలను డ్రాప్ ఛార్జీలను ప్రభుత్వ వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో మరో విద్యుత్ పోరాటం నిర్వహించాల్సి వస్తుందని ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రామచంద్రపురం శాఖ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, పాటిబండ్ల సోములు, బండి నాగరాజు, తుళ్లూరు వెంకటేశ్వరరావు, తల్లిబోయిన రామకృష్ణ, బడుగు అచ్చారావు, పంపి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి : చందనా



పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో సాధికారతను సాధించాలని సిఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ వైస్‌చైర్మన్ చంద్రిని చందనా ఆకుల అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కళాశాల ఉమెన్ ఆఫ్ వర్త్ (డబ్ల్యూఓడబ్ల్యూ) క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రిని చందనా ఆకుల మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంలో ఉన్నతంగా ఎదగటానికి కృషి చేయాలన్నారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చే దిశగా అడుగులు వేయాలని సూచించారు. నూతన క్లబ్ ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి అన్ని రంగాల్లో ముందడుగు వేసేందుకు కావాల్సిన శక్తియుక్తులను పొందాలని సూచించారు. విద్యార్థినులు ధైర్యంగా తాము ఎంచుకున్న రంగాల్లోకి అడుగులు వేయాలని కోరారు. తొలుత జరిగిన ర్యాంప్‌వాక్, మిస్ ఉమెన్‌లీడర్ తదితర పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, కోశాధికారి కాజా రాఘవయ్య, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, క్లబ్ కోఆర్డినేటర్ నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.


లక్కీ రెస్టారెంట్ ప్రారంభం



లక్కీ రెస్టారెంట్ ప్రారంభిస్తున్న నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కొత్తపేట కోమల విలాస్ సెంటర్‌లో లక్కీ రెస్టారెంట్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం లక్కీ రెస్టారెంట్‌ను విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఇరానీ చాయ్ కౌంటర్‌ను షేక్ ఫాతిమా బేగం, క్యాష్ కౌంటర్‌ను గూడేల శ్యాం కుమార్- జ్యోతిక కళ్యాణి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వన్‌టౌన్ ప్రాంతంలో లక్కీ రెస్టారెంట్ ప్రారంభం కావడం అభినందనీయమన్నారు. చక్కటి ఆహార పదార్థాలను అందజేసి ఈ ప్రాంతం పేరును లక్కీ రెస్టారెంట్ సెంటర్‌గా పిలుచుకునేంతగా ప్రజలకు చేరువ కావాలని నిర్వాహకులకు సూచించారు. లక్కీ రెస్టారెంట్ ప్రొప్రైయిటర్లు షేక్ ఖాజా మొహినుద్దీన్, రాళ్లపల్లి లక్ష్మి మాట్లాడుతూ వన్‌టౌన్ ప్రాంత ప్రజలకు చక్కటి రుచికరమైన ఆహార పదార్థాలను అందజేయాలనే లక్ష్యంతో తాము లక్కీ రెస్టారెంట్‌ను ప్రారంభించామన్నారు. అందరికీ అందుబాటు ధరలలో వెజ్, నాన్ వెజ్ బిర్యానీలు, షవర్మ, గ్రిల్ చికెన్, వివిధ రకాల టిఫిన్లు, ఇరానీ చాయ్, తదితర ఆహార పదార్థాలను రుచికరంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. లక్కీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి చంటి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో టోల్ బాదుడు విరమించుకోవాలి: విష్ణు



ప్రజాశక్తి - విజయవాడ : నగర రహదారుల్లో ప్రయాణించే వాహనాలపై టోల్ బాదుడుకు ప్రభుత్వం సిద్ధమవడంపై వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై భారాలు వేసేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోందని దుయ్యబట్టారు. ఇంతవరకు జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేసేవారని కానీ నగర రహదారులపై ప్రయాణించే వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకు కట్టబెట్టడమేనని పదేళ్ల పాటు వ్యాపార ప్రకటనలు, హోర్డింగుల ద్వారా కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయానికి కూడా గండిపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎపిలోని 16 నగరాల్లో ఉన్న 642.90 కిలోమీటర్ల మేర రోడ్లపై టోల్ బాదుడుకు ప్రభుత్వం సిద్ధమవగా విజయవాడ నగరంలో 23 కిలోమీటర్ల మేర 17 రహదారుల నిర్వహణను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించేందుకు చూస్తున్నారని నిప్పులు చెరిగారు. ఇదే జరిగితే సెంట్రల్ పరిధిలోని బిఆర్‌టిఎస్ రోడ్డు, సాంబమూర్తి రోడ్డు, జీఎస్ రాజు రోడ్డు సహా 7.3 కి.మీ. మేర బిజీగా ఉండే రహదారులపై అడుగు పెట్టాలంటే ఇకపై ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక్కో రహదారి కూడా 5 నుంచి 6 డివిజన్లను కలుపుతూ ఉంటుందని టోల్ వసూలుతో ఆయా ప్రాంతాల ప్రజలు ఎంతగా నష్టపోతారో ఒక్కసారి ఆలోచించాలని ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు రెండు నియోజకవర్గాల మధ్య అనుసందానంగా వందలాది మంది పేషంట్లు నిత్యం వస్తూపోతూ రద్దీగా ఉంటుందన్నారు. అటువంటి రహదారిలో టోల్ వసూలు చేయడంలో ప్రభుత్వ ఉద్దేశమేమిటని సూటిగా ప్రశ్నించారు. 6 నెలల కాలంలో నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటగా.. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15 వేల కోట్ల భారం వేశారని ధ్వజమెత్తారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి మసీద్ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా భవానీపురంలోని ఐఓసీ పెట్రోల్ బంకు, అల్లుడి పేట, బాల భాస్కర్ నగర్, రాజేంద్ర స్ట్రీట్, నాగార్జున స్ట్రీట్, మసీదు స్ట్రీట్, రంగూన్ సాహెబ్ వీధి, ప్రెసిడెంట్ వీధి వరకు ఈనెల 19వ తేదీ గురువారం ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు (3 గంటలు) పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ పి.రవీంద్ర బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్ఫోర్స్‌మెంట్ ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విజయవాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ కె.వి.సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది జగ్గయ్యపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గల ధర్మవరం పాడు తండ, శాంతినగర్ గ్రామాల్లో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాణవత్తు సావిత్రి (54 సీసాలు), పగిడిపరితి వెంకన్న (15 సీసాలు) లవద్ద నుండి మొత్తం 69 తెలంగాణ మద్యం బాటిల్స్ స్వాధీన పరుచుకొని వారిని అదుపులోనికి తీసుకొని వారి మీద కేసులు నమోదు చేసి స్టేషన్ కు అప్పగించారు. దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామ శేషయ్య, కె.మధు హెచ్‌సి, సిబ్బంది పాల్గొన్నారు.

దైవ స్వరూపి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 5వ వార్డు వై.వై కాలనీలో దైవ స్వరూపి మినిస్ట్రీస్ పాస్టర్ జోషఫ్ మోహన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయమానంగా అలంకరించారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్ధనలు, భజనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. వర్తమానికులు రాజమండ్రి సామ్యూల్ రాజ్, మద్దూరు ఎం యోహాను, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్టార్ హెల్త్ 'ఆరోగ్య డిజి సేవ' ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ అండ్ కంట్రోల్ (సీసీడీసీ) భాగస్వామ్యంతో తమ వినూత్నమైన సిఎస్‌ఆర్ కార్యక్రమం స్టార్ ఆరోగ్య డిజి సేవను ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఆరోగ్య సేవలు, అంతగా లేదా అస్సలు అందని మారుమూల ప్రాంతాల్లోనూ కీలకమైన వైద్య సర్వీసులను అందుబాటులోకి తెచ్చే దిశగా టెలీమెడిసిన్, మొబైల్ హెల్త్ యూనిట్ల సామర్థ్యాలను మేళవించడం ద్వారా గ్రామీణ కమ్యూనిటీల్లో ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంతరాలను భర్తీ చేయాలనేది లక్ష్యమన్నారు. ముందుగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళంలోని 44 గ్రామాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందని తెలిపారు. మధుమేహం, హైపర్‌టెన్షన్ వంటి వ్యాప్తి చెందని వ్యాధులకు సంబంధించి ప్రివెంటివ్ హెల్త్‌కేర్, నిర్వహణపై ప్రధానంగా దృష్టి పెడుతుందని తెలిపారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం : మంత్రి



బందరులో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పోతేపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మించడంతో పాటు గుంతలతో పాడైపోయిన రోడ్లన్నీ కూడా మరమ్మతులు చేపడుతున్నామన్నారు. జూవెలరి పార్క్ ఏర్పాటుతో అంచెలంచెలుగా అభివద్ధి చెందుతోందని, త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు కల్పనతో మరింత అభివద్ధి చెందుతుందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, బందరు ఆర్డీఓ కే స్వాతి, తహసిల్దార్ మధుసూదనరావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** భూసంబందిత, ఇరత సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేస్తున్న రెవెన్యూ గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సురేశకుమార్ తెలిపారు. కాటూరులో బుధ వారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని సదస్సుల ఉద్దేశాన్ని ప్రజల కు వివరించారు. ఈసందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాలకు 13, సర్వేనిమిత్తం 5.ధ రఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శేషగిరిరావు, సర్వేయర్ సురేశ్, ఆర యతేంద్రి యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని డోకిపర్రు గ్రామంలో రెవెన్యూ సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులు తాసిల్దార్ బి.లోకరాజు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు అర్జీ రూపంలో ఈ సదస్సులో అందిస్తే వెంటనే పరిష్కారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసాల జ్యోతి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మోపిదేవి మండల పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గా వాణి అన్నారు. మోపిదేవి మండలంలోని వెంకటాపురం గ్రామ సచివాలయం వద్ద బుధవారం రెవెన్యూ సదస్సును గ్రామపంచాయతీ సర్పంచ్ తుమ్మా సోములమ్మ అధ్యక్షతన నిర్వహించారు. తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, మండల సర్వేయర్ రామకష్ణ లు గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దుర్గా వాణి మాట్లాడుతూ చిన్నచిన్న భూసమస్యలపై కోర్టుకు వెళ్లకుండా, గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఆర్ఐ మోపిదేవి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ సూపర్నెండెంట్ బొప్పన సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన :** రైతుల సమస్యలు పరిష్కరించడానికి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి తాసిల్దార్ కూనప రెడ్డి అనిల్ కుమార్ వివరించారు. బుధవారం మండల పరిధిలోని కొప్పల్లి, ముచ్చిలగుంట, ముచ్చర్ల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుల వద్ద నుంచి 21 దరఖాస్తులు స్వీకరించారు. మండల సర్వేయర్ జేసుదాస్, ఇంచార్జ్ ఆర్ఐ ఈడే విజయలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గోదాములో బియ్యం తరుగుదలపై విచారించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మండలం పొట్లపాలెంలోని పౌరసరఫరాల సంస్థ అద్దె గోదాముల్లో బియ్యం తరుగుదలపై పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ గోదాముల్లో 3708 బియ్యం బస్తాలు తరుగుదల వచ్చిందని ముందుగా అధికారులు, తర్వాత 4, 840 బస్తాలు తరుగుదల వచ్చిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ వెల్లడించిన వివరాల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోందని, గోదాముల్లో స్టాక్ నిల్వలు, వినియోగంపై సరైన వివరాలను ప్రభుత్వం అందించలేకపోవడం శోచనీయం అన్నారు. గోదాములు తనిఖీ వ్యవస్థను పటిష్ట పరిచి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పొట్లపాలెం గోదాములో బియ్యం తరుగుదలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఈ బియ్యం గోల్ మాల్ వెనక ఎంతటి వారు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కష్ణా జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

సత్య షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : సత్య 42వ షోరూంను పెనమలూరు నియోజకవర్గం పోరంకిలో బుధవారం ప్రారంభించారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 41 షోరూంస్ కలిగి ఉండి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల ప్రముఖ అన్ని బ్రాండ్ల మొబైల్స్, లాప్టాప్స్, ఏసీ, వాషింగ్ మిషన్స్, ఎల్ఈడిస్ మొదలగు అన్నిటిని అతి తక్కువ ధరలతో ప్రజలకు అందిస్తున్నామని సత్య ఏజెన్సీస్ ఏపీ హెడ్ సెంథిల్ తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తోటకూర భార్గవి, సౌరీ ఫాదర్ రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సత్య షోరూం స్టాఫ్తో పాటు ప్రముఖ కంపెనీల సేల్స్ ఎగ్జిక్యూటివ్ పాల్గొన్నారు.



షోరూం ప్రారంభిస్తున్న దృశ్యం

జీవామృతం తయారీపై అవగాహన



ప్రజాశక్తి-మోపిదేవి : పంటలు కూరగాయల మొక్కలు పెంపకంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం ఆరోగ్యానికి మంచిదికాదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం పరివేక్షణలో మోపిదేవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కేవీకే సమన్వయ కర్త డా.డి. సుధారాణి అధ్యక్షతన జీవామతం తయారీ విధానంలో నైపుణ్యత పై బుధవారం అవగాహన కల్పించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. వెంకట లక్ష్మీ మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయంలో భాగంగా జీవామతం తయారీ విధానాన్ని నైపుణ్యత ప్రదర్శన ద్వారా ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. ఈ జీవామతం వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో వరి, మినుము, కూరగాయ మొక్కలకు ఇతర పంటలకు వినియోగించుకోవచ్చుని తద్వారా మొక్కలకు మంచి పోషకాలు అంది భూమి సారవంతం తయారవుతుందన్నారు. కేవికే శాస్త్రవేత్త డా. రేవతి, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.జయంతి, ఐసిఆర్పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు టార్పాలిన్ పట్టాలు అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల : వాతావరణ శాఖ వారి వర్ష సూచన నేపథ్యంలో ఘంటసాల మండల పరిధిలో రైతులు తమ వరి పంటను వర్షం బారి నుండి కాపాడుకోవటానికి టార్పాలిన్ పట్టాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తహసీల్దార్ బి.విజయప్రసాద్ బుధవారం తెలిపారు. రైతులు ధాన్యంను సురక్షిత ప్రదేశంలో భద్రపర్చుకోవటానికి దేవరకోట, ఘంటసాల, మల్లంపల్లి గ్రామాల్లోని గోడౌన్ లలో వీటిని అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం రాశులు, బస్తాలను వర్షానికి తడవకుండా కప్పుకోవటానికి టార్పాలిన్ పట్టాలను ఉచితంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకుని వర్షం తగ్గిన అనంతరం జాగ్రత్తగా తిరిగి అందజేయాలని తెలిపారు. ఏవో కె.మురళీకష్ణ మాట్లాడుతూ మండలంలోని 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉన్నాయని రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. అనంతరం రైతులకు టార్పాలిన్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ధాన్యం సేకరణ మండల కమిటీ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, ఆర్ఐ శ్రీనివాస్, విఏఏ వై.ఆలీ పాల్గొన్నారు.

పాలకాయితిప్ప గేట్ మూసివేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలోని పాలకాయితిప్ప బీచ్ గేట్లు మసివేసినట్లు ఫారెస్ట్ అధికారులు బుధవారం తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున బీచ్ వద్దకు యాత్రికులను అనుమతించడం లేదన్నారు. ఈ మేరకు పాలకాయతిప్ప వద్ద బీచ్ గేట్లు మూసి వేసినట్లు తెలిపారు. యాత్రికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.



మూసివేసిన గేట్లు



వాలీబాల్ పోటీలకు ఉయ్యూరు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజయవాడ దుర్గా మల్లేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన కృష్ణావిశ్వ విద్యాలయ అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీల్లో ఏజిఅండ్ఎస్జి కళాశాల విద్యార్థినులు ద్వితీయస్థానం సాధించగా అందులో ఇద్దరు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైయ్యారు. ఈస<ంఁ>దర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ మాట్లాడుతూ కష్ణా విశ్వవిద్యాలయ అతర కళాశాలల పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిను ల టీమ్ లోని జె.జయ, జె.సుధారాణి జనవరి 5 నుండి 9వరకు కేరళాలోని క్యాలికట్ యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్సౌన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో కష్ణా విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటారని తెలిపారు. అంతర్ కళాశాలల పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినులు, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన ఇద్దరిని ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ పి.చంద్రబాబు అభినందించారు.

ఎన్టిఆర్ స్టేడియం క్రీడాకారుడికి పతకం



క్రీడాకారుడిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల విజయవాడలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా బాడీ బల్డింగ్ పోటీలలో ఎన్టిఆర్ స్టేడియం క్రీడాకారుడు నత్త నితిష్ కుమార్ 75 కేజీల శరీర బరువు విభాగంలో కంచు పతకం సాధించడం అభినందనీయమని స్టేడియ కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో పతకం సాధించిన నత్త నితీష్కుమార్ను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు బస్సు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నుండి విజయవాడకు రాత్రి 9:30 తర్వాత పల్లె వెలుగు పాసింజర్ బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మచిలీపట్నం ఆర్టీసి అధికారులను కోరారు. బస్సులేని కారణంగా మచిలీపట్నం నుండి విజయవాడ మధ్యలో పలు గ్రామాలకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు రైతులు గ్రామీణులు మహిళలు విద్యార్థులు చిన్న చిన్న షాపుల్లో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆర్టీసి బస్సులు లేక రాత్రిపూట ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారని పేదవారు ప్రయాణ ఖర్చులను భరాయించలేకపోతున్నారని కనుక త్వరితగతిన రాత్రి 10:30 బస్సును పునరుద్ధరించాలని కోరుతూ బుదవారం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కోకా ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలు ట్రైనింగ్ క్లాసుల రెండో రోజు మంగళవారం విస్తరణాధికారి కె.పద్మావతి అధ్యక్షతన శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో పాటు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు. మొత్తం సిబ్బందిని రెండు క్లాసు రూమ్‌లలో మొత్తం 172 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రెండో రోజు ఉదయం 9 గంటలకు మొదలై గ్రామల అభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్ర, వాటిని ప్రణాళిక బద్ధంగా ఎలా చేసుకోవాలి అనే విషయాలు తెలిపారు. గ్రామ స్థాయిలో వాటిని ఎలా అమలు చేసుకోవాలి. వాటి ఆర్థిక వనరుల ఏర్పాటు, గ్రామపంచాయతీల్లో మెరుగైన సేవలు అందించటంలో సిబ్బంది విధి విధానాల గురించి మాస్టర్ ట్రైనర్ ఎస్.లింగయ్య, జి.శ్రీనివాసరావు, జి.సైదా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారి ఎల్.చిట్టిబాబు, పంచాయతీరాజ్ ఎఇ కె.శ్రీనివాసరావు, వెలుగు ఎపిఎం ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్‌ఎ ఈ స్వామినాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. **నందిగామ :** సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పని చేయాలని నందిగామ మండల పరిషత్ అధ్యక్షుడు ఆకుల హనుమంతరావు (రంగా) పేర్కొన్నారు. నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో



శిక్షణా తరగతులకు హాజరైన సర్పంచులు (నందిగామ)

రెండు రోజులుగా సర్పంచుల శిక్షణా తరగతులు జరిగాయి. బుధవారం జరిగిన శిక్షణా తరగతుల్లో ఎంపిపి ఆకుల హనుమంతరావు మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు సరైన వైద్యం అందటం లేదని, ప్రైవేటు పశువైద్యులు మాయామంత్రాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని, తక్షణమే ప్రభుత్వ పశువైద్యులు గ్రామాల్లో పర్యటించి పశువులకు మెరుగైన వైద్యం అందించి పశురైతులకు మేలు చేయాలని కోరారు. గ్రామాల్లో డ్రెయినేజీ నిర్మాణానికి మండల పరిషత్ ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి రూ.2 లక్షల నిధులు మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సున్నం, బ్లీచింగ్ చల్లించాలని కోరారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి చేయడానికి సర్పంచులు, కార్యదర్శులు సంయుక్తంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒపి ఆర్‌డి జ్యోతి, పలువురు అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంధన వారోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం జాతీయ ఇంధన వారోత్సవాలు సందర్భంగా కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంధన వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీప్యూటీ సెక్రటరీ యమ్.సుశీల ప్రసంగిస్తూ డిసెంబర్ 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి సత్ సంకల్పం రేపటి వెలుగుకు సహకారం అవుతుంది. విద్యుత్ పొదుపు తో ఇంధనం ఆదా అవుతుందని అందుకు గాను ఇంధన పరిరక్షణ కొరకు ఎల్‌ఈడి బల్బ్‌ల వాడకం గురించి, కరెంట్ ఇస్త్రీ పెట్టెల వాడకం, ఎక్కువ స్టార్‌లు ఉన్న గృహోపకరణల వాడకం తదితర వాటి గురించి విద్యార్థులైనా మీరు మీ తల్లిదండ్రులకు మీకు తెలిసినవారికి తెలియచేసి విద్యుత్ ను పొదుపుగా వాడేలా అవగాహన కల్పించాలని, విద్యుత్ వినియోగంపై అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని



తెలిపారు. విద్యుత్ వినియోగం పెరగడంతో ప్రకృతి సహజ సిద్ధంగా లభించే బొగ్గు, నీరు ఉత్పత్తి చేయడంతో తరిగిపోతున్నాయని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్ ఇఅండ్‌సి వెంకటరావు, ఎనర్జీ మేనేజర్ బి.హరి కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఎల్ సుహాసిని, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థను కొనసాగించాలి

విజయవాడ : వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 50 గంటల ఆత్మగౌరవ దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ సందర్శించి మద్దతు తెలిపి దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్ వ్యవస్థను కొనసాగించి మాట నిలబెట్టుకోవాలని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి చాటుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. మూడో రోజుకు చేరుకున్న 50 గంటల దీక్షలో కె.రామకృష్ణ మాట్లాడుతూ వలంటీర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ఎన్నికల్లో సాక్షాత్తు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారమే వలంటీర్లను కొనసాగించాలని 10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు. హామీ ప్రకారం న్యాయం చేయాలని కోరారు. వైసిపిలో పనిచేసిన ఎంఎల్‌ఎలు, మంత్రులను ఇప్పుడు ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం ఎంఎల్‌ఎ టికెట్లు ఇచ్చి మంత్రి పదవులు ఇచ్చి రాజ్యసభ సీట్లు ఇచ్చి పెద్దపెద్ద స్థాయిలో కూర్చోబెట్టిందని గత ప్రభుత్వ హయాంలో ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేసిన వలంటీర్లను ఒక పార్టీకి ఆపాదించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. వలంటీర్లకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర



మాట్లాడుతున్న రామకృష్ణ

బాబు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్.జి, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందగల సాయికుమార్, సందర్శించి వలంటీర్లకు మద్దతు తెలిపి మాట్లాడారు.

సొమ్మసిల్లి పడిపోయిన వలంటీర్లు

వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 50 గంటల ఆత్మగౌరవ నిరసన దీక్షలో వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మమత, ఉపాధ్యక్షురాలు సరోజినీలో సొమ్మసిల్లి పడిపోయారు. వారిని హనుమాన్‌పేటలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. ఈ దీక్షా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎఐవైఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, రాష్ట్ర కార్యదర్శి కుమార్, శిరీష, వెంకటసుబ్బయ్య, రాజేష్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమం చేపట్టిన సిఐటియు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్

ప్రజాశక్తి - మైలవరం : గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి బుధవారం స్థానిక గిరిజన పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 రోజులుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విజయవాడలో ఆందోళన చేస్తున్నారని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరకొస్తున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎ.అనిత, ఎస్‌కె.హసీనా, జి.శాంత కుమారి, శ్రీలత, టి.తిరుపతమ్మ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం.చరణ్ తదితరులు పాల్గొన్నారు.




ఎరువులు తనిఖీ చేస్తున్న ఎడిఎ శశికళ, తదితరులు

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం నరసాపురం రైతు సేవా కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎడిఎ శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. రబీలో సాగుచేసే రైతులు అందరూ తప్పనిసరిగా పంటల బీమాలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆధార్‌కార్డ్, పొలం పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రైతు సేవా కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్‌తో కామన్ సర్వీస్ సెంటర్లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్లో పంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఎడిఎ తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం వరి (గ్రామము యూనిట్) - రూ.126 - ఎకరానికి, మొక్కజొన్న (మండలం యూనిట్) - రూ.126- ఎకరానికి, పంటలకు బీమా చేసేందుకు చివరి తేదీ 31-12-2024 అని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రైతులందరూ రబీ పంటకు ఇ-క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. విస్సన్నపేట మండలంలోని ఎరువుల షాపులను ఎడిఎ శశికళ, మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి తనిఖీ చేశారు. డిఎపి ఎరువుల బస్తాలను కంపెనీ వారిగా ఇన్ వాయిస్‌లు, స్టాకులు చెక్ చేసి శాంపిల్ తీసి పరీక్ష నిమిత్తం ఎరువుల ల్యాబ్‌కి పంపిస్తున్నట్లు తెలిపారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను మొదటిగా జగ్గయ్యపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుకు దేవస్థాన వంశ పారంపర్య ధర్మకర్త తరుపున పి.రాంప్రసాద్, దేవస్థాన కార్యనిర్వహణా ధికారి కానూరి సురేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి దేవస్థాన క్యాలెండర్స్ అందజేశారు.



వికలాంగుడికి బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వికలాంగుడికి అలింకో ఫౌండేషన్ సౌజన్యంతో జగ్గయ్యపేట నియోజకవర్గం వికలాంగుల, స్వయం శక్తి సంక్షేమ అభివృద్ధి సంఘం అధ్యక్షులు వడ్డెపూడి ఉమా మహేశ్వరరావు బ్యాటరీ ట్రై సైకిల్ జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య చేతుల మీదుగా అందజేశారు. స్వయంగా నెల్లూరు వెళ్లి మంగొల్లు గ్రామానికి చెందిన గజ్జెల లక్ష్మి నారాయణ అనే పూర్తిగా నడవలేని వికలాంగుడికి ఈ సైకిల్ అంద జేశారు. శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఇలాం టి వికలాం గులను గుర్తించి వారందరికీ ఇ లాంటి సైకిల్స్‌ను అందజేద్దాం అని ఇలాంటి వారిని గుర్తించాలని అన్నారు. వీలైతే ప్రభు త్వం ద్వారా ఇలాంటి బ్యాటరీ ట్రై సైకిల్స్‌ను ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామని తాత య్య తెలిపారు. వికలాంగుల కార్యదర్శి గొనె విజయలక్ష్మి, అలోష్, సింగం వీర్రాజు పాల్గొన్నారు.



ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ సదర్లాండ్ బహుళ జాతి సంస్థ బుధవారం ప్రాంగణ ఎంపిక నిర్వహించింది. ఈ ఎంపిక ప్రక్రియకు వివిధ కళాశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 2.6 వార్షిక వేతనం ఉన్న ఈ ప్రక్రియకు సింహభాగంగా శ్రీవాహిణి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 53 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతిభ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అవకాశాలు దక్కించుకున్నారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియ కంపెనీ హెచ్.అర్ విమల్ ఆధ్వర్యంలో జరిగింది. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ రంగ నాగేంద్రబాబు, కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు, వివిధ విభాగాధిపతులు ఉద్యోగ సెల్ విభాగాధిపతులు షరీఫ్, సత్య ప్రసాద్ తదితరులు అభినందించారు.

'పినాకిల్' ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ మార్గదర్శకులైన లీడ్ గ్రూప్, బుధవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో పినాకిల్‌ను ప్రారంభించినట్లు సంస్థ సిఇఒ సుమీట్ మెహతా తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇది పూర్తిస్థాయిలో పరిశోధించబడిన పాఠ్యాంశాలు, బోధనా శాస్త్రం, కంటెంట్‌ను మిళితం చేసే మొట్ట మొదటి, ఆధునిక పాఠ్య ప్రణాళిక అన్నారు. 60వేలు కంటే ఎక్కువ, అధిక రుసుం గల పాఠశాలల అవసరాలను ఇది తీర్చనుందని తెలిపారు. భారతదేశంలోని అధిక-రుసుము గల పాఠశాలలు సాధారణ పాఠ్యప్రణాళికలకు మించి కోరుకునే అవసరమైన ఆవిష్కరణ, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పినాకిల్ అందిస్తుందన్నారు. 'పినాకిల్ రెండు సంవత్సరాల కంటే ఎక్కువ పరిశోధన, దేశవ్యాప్తంగా పాఠశాలల సహకారం నుండి వచ్చిన పరిజ్ఞానంతో నిర్మించబడిందని తెలిపారు.



పైడమ్మను దర్శించుకున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పెడన : పైడమ్మతల్లి అమ్మ వారిని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ఘటాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో తిక్కిశెట్టి మోహన్ రావు ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆలయ ధర్మకర్త తోట వెంకట రామారావు, ఆలయ ఉత్సవ కమిటీ, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రామలక్ష్మీ కాలనీకి చెందిన బట్ట కోటేశ్వరరావు అమ్మవారి సిరి బండి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు.

నేడు విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రెవెన్యూ సమావేశ మందిరంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు గురువారం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కష్ణ నాయక్ తెలిపారు. బుధవారం అవనిగడ్డ రెవెన్యూ సమావేశ మందిరం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడ కన్స్యూమర్ గ్రీవెన్స్ ఎస్ రెడ్రెసెల్ ఫోరం ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుం దన్నారు. సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ ఫోరం సభ్యులు జిల్లా అధికారులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

చిరుజల్లులతో రైతుల్లో గుబులు

ప్రజాశక్తి-గన్నవరం : చిరుజల్లులతో రైతుల్లో గుబులు మొదలైంది. మారుతున్న వాతావరణ పరిస్థి తులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు ఖరీఫ్ వరి కోతలు వేగంగా జరుగుతుండటంతో రైతాంగం మిల్లులకు ధాన్యం తరలించే పనిలో ఉన్నారు. మరోవైపు ఖరీఫ్ లో మెట్టలో సాగుచేసిన మినుము తీత పనులు పూర్తై పంట చేలల్లో ఉంది. ఇలాంటి పరిస్థితులతో అల్పపీడన ప్రభావంతో భారీ వర్షసూచన రైతుల్లో గుబులు రేపుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కృష్ణా జిల్లా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. బుధవారం ఉదయం నుంచి తీవ్ర మైన చలిగాలులు వీస్తున్నాయి. సాయంత్రం నుంచి ఆకాశం మేఘావతమై కారుమబ్బులు కమ్మేయి. అక్కడక్కడా చిరుజల్లులు పడుతున్నాయి. గురువారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 25 వేల హెక్టార్లలో గన్నవరం డివిజన్లో వరి సాగు చేపట్టారు. ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంకా అనేక గ్రామాల్లో పంటను కోత కోయించి బహిరంగ ప్రదేశాలు, కల్లాల్లో రైతులు ఆరబోసుకున్నారు. వర్ష సూచనతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇటీ వల ఫెంగల్ తుపాను ప్రభావంతో కురిసిన మోస్తరు వర్షాలకే పలు చోట్ల రాసులపైన ఉన్న ధాన్యం



తడిసింది. ఎకరాకు 2 బస్తాల వరకూ నష్టాన్ని చవిచూశారు. మళ్లీ వర్షం పడితే తీవ్రంగా నష్టపోతామని రైతులు చెబుతున్నారు.

మినుము రైతులదీ అదే పరిస్థితి..

భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతో ప్రత్యామ్నాయం గా రైతాంగం మెట్ట గ్రామాల్లో అనేక చోట్ల మినుము సాగు చేసినట్లు రైతులు చెప్పారు. ప్రస్తుతం మినుము పంట చేతికి రావడంతో రెండు రోజులుగా తీత పనులు, చేపట్టారు. మినుము తీత పూర్తయిన పొలాల్లో పంట కల్లాల్లోనే ఉంది. ఈ తరుణంలో ఏర్పడు తున్న అల్పపీడనం తమను పుట్టి ముంచకుండా ఉంటే చాలని మినుము రైతులు కోరుతున్నారు.

ముగిసిన రేషన్ డీలర్‌షిప్ రాత పరీక్షలు



ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన రేషన్ డీలర్‌షిప్ దరఖాస్తుదారుల రాత పరీక్షలు బుధవారం ముగిశాయి. ఈ పరీక్షలను గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి బాలసుబ్రహ్మణ్యం తన సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని 49 ఖాళీలకు 88మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారిలో తొమ్మిది మంది అనర్హులుగా తిరస్కరించా మన్నారు. మిగిలిన 79 మంది దరఖాస్తుదారులకు నిర్వహించిన పరీక్షల్లో 78 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏఓ బాలాజీ, ఆర్ఐ నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో మండలంలోని కౌతరం ఉర్దూ పాఠశాలలో మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కుల గురించి అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్ సభ్యులు శశికళ, వైసీపీ ప్రసాద్, పరంధామయ్య, సిహెచ్ బాలాజీ, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు



గుడివాడ మండలంలో శిక్షణ పొందిన సిబ్బంది

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డిజిఎస్) సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో రెండు రోజులు శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి. పి. డి. పి ఆక్టివిటీస్ గురించి, 9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాధులు కలిగిన, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత తదితర అంశములపై శిక్షణ ఇచ్చారు. డివిజనల్ డెవెలప్మెంట్ అధికారి వి.సుజాత హాజరై ఎల్ఎస్‌డిజిఎస్ ప్రాముఖ్యతను ముగింపు ట్రైనింగ్‌లో వివరించారు. గ్రామ పంచాయతీ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బివై విప్ప ప్రసాద్, ఈవోపీఆర్‌డి జి శ్రీనివాసరావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలములోని సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-5), సచివాలయ సిబ్బందికి మండల పరిషత్ సమావేశపు మందిరంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జీపిడిపి ఆక్టివిటీస్ గురించి,9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయములు, సామాజిక న్యాయము, భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర అంశములపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ లెవెల్ డెవెలప్మెంట్ ఆఫీసర్ గుడివాడ వి సుజాత, ఎంపీడీవో విజయసారథి పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో రెండో రోజు గ్రామ అభివృద్ధి సుస్థిర ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ కార్యదర్శులు గ్రామ సర్పంచుల కు శిక్షణ నిర్వహించారు. బాపట్ల శ్రీనివాస్ డిఆర్పి గా హాజరుకాగా ఎంపీడీవో ఎం మరియా దేవి అధ్యక్షతన ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఈవోపీఆర్డి ఏ అరుణకుమారి పాల్గొనగా మండల స్థాయి రిసోర్స్ పర్సన్స్ అవగాహన కల్పించారు.

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న

స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 6వ తరగతి నుండి 10వతరగతి ఉదయం 7.30 నుండి రాత్రి 8 గంటల వరకు పాఠశాలను నిర్వహిస్తున్న ఉయ్యూరు లోని విజయసాయి పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతుల పేరుతో ఉదయం 7.30గం నిమిషాల నుండి రాత్రి 8:00 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విజయసాయి పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని యాజమాన్యం ధోరణి దారుణంగా ఉందని విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నిస్తే మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు అని చాలా దారుణంగా మాట్లాడారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను నిలిపివేయాలని దానికి వత్తాసు పలుకుతున్న స్థానిక ఎంఈఓల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన మానసిక ఒత్తిడి లేని చదువులు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు హారిక, పూజిత, రాజా, సలీం, ఉయ్యూరు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో బుధవారం పెన్షనర్స్ డే సందర్భంగా విశ్రాంత అధ్యాపక బందం సీనియర్ పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. అక్కనేని కళాశాలలో పొలిటిక్స్ డిపార్ట్మెంట్‌లో దీర్ఘ కాలం పనిచేసి రిటైరైన యం.హనుమంతరావు, అబ్దుల్ షుకూర్, కె.సి.గాంధీ బాబులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుల బందం అధ్యక్షులు డా.సి సూర్యచంద్రరావు, సెక్రటరీ డా.కొడాలి సోమ సుందరరావు, మాగంటి వీరభద్రరావు, లక్ష్మీపతి, సి.వి.యస్ ప్రసాదరావు, కెయస్ఆర్ ఆంజనేయులు, పరంధామరావు, డా.ఇ.మురళీకష్ణ, హరిప్రసాద్, పి.విమల, డా. పసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమార్కులను వదిలిపెట్టం : గురుమూర్తి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వైకాపా నేతల రేషన్ బియ్యం అక్రమాలను, దందాలను వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. బుధవారం తోట్లవల్లూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆహార భద్రత కోసం నిల్వ చేసిన బియ్యాన్ని మాయం చేసిన పేర్ని నాని అవినీతి పేదల కడుపు కొట్టారన్నారు. ప్రాథమికంగా రికార్డుల ప్రకారం చూస్తే 185 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయినట్లు గుర్తించారని, ఐదేళ్ల కాలంలో ఇంకా ఇలాంటి అవినీతి ఎంత జరిగిందో అధికారులు లోతైన దర్యాప్తు చేస్తామన్నారు.

ఉప్పులూరు రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రతీరోజూ సరాసరిన 80 నుండి 90 సార్లు ఉప్పులూరు వద్ద రైల్వే గేటు మూస్తుండటం వలన సత్వరమే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు.బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంకిపాడుతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన వారు, దివిసీమ వైపు నుండి కరకట్ట మీదుగా గన్నవరం విమానాశ్రయం చేరుకునే ప్రయాణికులకు కంకిపాడు-కేసరపల్లి రహదారి ఎంతో కీలకమన్నారు. పైగా చెరకు క్రషింగ్ సీజన్‌లో ట్రాఫిక్ రద్దీ మరింత అధికంగా ఉంటుందన్నారు. ఒక్కోసారి రెండు మూడు రైళ్లు ఒకేసారి వెళ్లేందుకు వీలుగా ఎక్కువ సేపు రైల్వే గేటును మూసి ఉంచుతున్నందున ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి చొరవ తీసుకొని, సత్వరమే ఈ రహదారిలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకొని ప్రయాణికుల అవస్థలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.



సిపికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

సెమీ క్రిస్మస్ వేడుకలు

విజయవాడ : క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీసు, పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బందికి ముందుగా రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు అందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా, ఆనందదాయకంగా ఉందని తెలిపారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇన్‌ఛార్జి అడ్మిన్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు, ఎఒ సునీత, పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ సోమయ్య, ఎసిపిలు, పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



42 మందికి ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిఎస్‌సి, బిసిఎ, బిబిఎ, బి.కాం చివరి సంవత్సరం విద్యార్థులు 42 మంది ప్రముఖ ఐటి దిగ్గజ సంస్థ ఎక్సెంచ్యూర్ లో సిస్టం అండ్ అప్లికేషన్ సర్వీసెస్ అసోసియేట్లుగా ఉపాధి అవకాశాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. మొఘల్ రాజపురంలోని కళాశాలలో ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ గత నెలలో తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కాగ్నిటివ్ టెస్ట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన కమ్యూనికేషన్ అసెస్మెంట్, హెచ్.ఆర్.ఇంటర్వ్యూల ఫలితాలు విడుదల చేయగా అత్యధికంగా తమ కళాశాలకు చెందిన 42 మంది ప్రతిభ కనబరిచి ఉపాధి అవకాశాలు పొందినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యబోధనతో పాటు నిపుణులైన శిక్షకుల సేవలను వినియోగించుకుని సమస్య పరిష్కారం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల్లో ఇచ్చిన శిక్షణ ద్వారా గత సంవత్సరాల కంటే అధిక సంఖ్యలో విద్యార్థులు విజయం సాధించగలిగారని శిక్షణ ఉపాధి విభాగం అధికారి కావూరి శ్రీధర్ తెలిపారు. ప్రతిష్టాత్మక ఎక్సెంచ్యూర్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను సిద్ధార్థ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు మలినేని రాజయ్య, పాలడుగు లక్ష్మణరావు, కళాశాల కన్వీనర్ సూరెడ్డి వెంకటేశ్వరరావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ జంపాల, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.





'హైలైఫ్' ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని హోటల్ నోవాటెల్‌లో బుధవారం హై లైఫ్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు పి.డొమినిక్ మాట్లాడుతూ డిజైనర్ వేర్, చీరలు, వెడ్డింగ్ వేర్, బ్రైడల్ వేర్, వెడ్డింగ్ జ్యువెలరీ, వెడ్డింగ్ చీరలు, ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ప్రత్యేక ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. వివిధ దేశాలలో ఎక్కువ మంది ఇష్టపడే ఎగ్జిబిషన్ బ్రాండ్‌గా, అతిపెద్ద ఎగ్జిబిషన్ బ్రాండ్‌లో ఒకటిగా సృజనాత్మక ఫ్యాషన్‌లు, ట్రెండింగ్ డిజైనర్ దుస్తులు, ప్రత్యేకమైన జీవనశైలి ఉత్పత్తులు, ఆభరణాలు మరెన్నో హై లైఫ్ అందిస్తుందని తెలిపారు. ఇది వినూత్నమైన ప్రదర్శన, డిజైనర్ ఫ్యాషన్‌లు, ట్రెండీ ఫ్యాషన్ వేర్, వెడ్డింగ్ ఫ్యాషన్‌లు, జ్యువెలరీ, బ్రైడల్ ఫ్యాషన్ ఎసెన్షియల్స్, ఫ్యాషన్ అండ్ జీవనశైలి ఉత్పత్తులు వంటి ప్రత్యేక ప్రదర్శనలను ఇది కలిగి ఉందని తెలిపారు. ఫ్యాషన్ డిజైనర్ల నుండి తాజా కలెక్షన్, ఫ్యాషన్ లేబుల్‌లు ఇక్కడ ప్రదర్శించనున్నామని అన్నారు. ఫ్యాషన్ షాపింగ్, ఎక్స్‌క్లూజివ్ వెడ్డింగ్ షాపింగ్, బ్రైడల్ ఫ్యాషన్‌లు, ఆభరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు ఉంటాయని అన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కంచికచర్ల : సైబర్ నేరాల పట్ల డిజిటల్ అరెస్టు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎసిపి తిలక్ తెలిపారు. సంవత్సరాంతపు పరిశీలనలో భాగంగా బుధవారం కంచికచర్ల పోలీస్‌స్టేషన్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఈజీ మనీ పేరుతో కనిపించే యాప్‌లు, లోన్ యాప్‌లు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు యాప్‌ల ద్వారా సంప్రదించి వారి వారి అకౌంట్లో నుండి నగదు తస్కరించే అవకాశం ఉందని అటువంటి సమయంలో 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రూపొందించిన పిజిఆర్‌సి యాప్ ద్వారా పిటిషన్లు నిర్ణయిత సమయంలో పరిష్కరించే అవకాశం ఉందని యాప్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత తగిన సమయంలో పరిష్కారం కాకపోతే లీగల్ మార్గాలను అన్వేషించి పిటిషనర్లకు న్యాయం చేసేలా మార్గ నిర్దేశకాలున్నాయని తెలిపారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి మాదకద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన పిల్లలను రీహాబిటేషన్



కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతున్న నందిగామ ఎసిపి

సెంటర్లలో ఉంచడం ద్వారా వారిలో మార్పు తీసుకురావచ్చని తమను సంప్రదిస్తే తగు సహాయం చేస్తామని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాలకు అతివేగం ప్రధాన కారణంగా గుర్తించామని వాహనాన్ని నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. డిజిటల్ అరెస్టుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. నేర నియంత్రణలో భాగంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కంచికచర్ల సిబ్బంది పనితీరు బాగుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ చవాన్ కంచికచర్ల ఎస్ఐ రాజు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మా గోడు వినండి...

రెవెన్యూ సదస్సులో ఈనాం భూ బాధితుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఈనామ్ భూబాధితుల సమస్యను పరిష్కరించాలని, రెవెన్యూ సదస్సులో సిపిఎం నాయకులు కటారపు గోపాల్, భూ బాధితుల సంఘ నాయకులు రాటకొండ కోటేశ్వరరావు అధికారులను కోరారు. బుధవారం నందిగామలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈనాం భూ బాధితులు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులను నిలదీశారు. నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ, తహశీల్దారు సురేష్, నందిగామ రామలింగేశ్వర దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గంగాధర్ పాల్గొన్నారు. ఈనామ్ భూబాధితుల సమస్య నివారణకు 22ఎ క్లాసుకు సవరణ తేవాలని బాధితులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 1955 మద్రాసు ఎస్టేట్ ల్యాండ్ బిల్లు 1965లో నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెక్షన్ 3(2ఎక్స్ఎ)లను సవరించి 7.1.1948 నాటికి ఎవరి స్వాధీనంలో ఉన్న ఈనామ్ భూములను వారికే రైతువారీ పట్టాలు మంజూరు చేసేందుకు వీలుగా నిబంధనలు జారీ అయ్యాయని తెలిపారు. పిల్లల చదువులకు, బ్యాంకు లోన్లు, ష్యూరిటీ అంగీకరించడం లేదని, వారి చదువులు అర్ధంతరంగా ఆగిపోయాయని తెలిపారు. ఈ క్లిష్ట స్థితిలో కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారని, చట్టాలు



రెవెన్యూ సదస్సులో నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న ఈనాం భూ బాదితులు

ఉన్న అంశాల ఆధారంగా న్యాయస్థానాలు యిచ్చిన తీర్పు వల్ల కూడా కొనుగోలు దారులు వెతలు తీరలేదన్నారు. బాధితుల సమస్యలు పరిష్కరించడానికి తగిన ఫోరమ్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, భూ బాదితులు దిగుమర్తి కష్ణ మూర్తి, రాటకొండ నరేష్, సిపిఎం నాయకులు బచ్చులికూర లాజరు తదితరులు పాల్గొన్నారు.

21న జాబ్‌మేళా

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ - సీడాప్ సంయుక్త అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 21న శనివారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రమేష్ హాస్పిటల్స్ ఎదురుగా, 'ఎపిఎస్ఎస్‌డిసి' జిల్లా కార్యాలయంలో 'జాబ్‌మేళా' నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ జాబ్ మేళాలో, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దొడ్ల డైరీ లిమిటెడ్, కోస్టల్ న్యూమటిక్ ఏజెన్సీస్, రమా క్లాత్ స్టోర్స్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీల్లో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపికయిన వారికి నెలకు సుమారు రూ.12వేల నుండి రూ.35వేల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగావకాశాలున్నాయని తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jobmela-naipunyam లింక్‌లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్‌మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 9391254464, 9347779032 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఐసిఐసిఐ ప్రూ లైఫ్‌తో క్లెయిమ్‌ల పరిష్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ జూలై 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు అత్యధికంగా 99.04 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని సాధించినట్లు సంస్థ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిస్.బి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ముఖ్యంగా డెత్ క్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి తీసుకున్న సగటు సమయం కేవలం 1.2 రోజులు మాత్రమే అన్నారు. 'క్యూ 2లో, తాము 99.04 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉన్నామన్నారు. అయితే చివరిగా స్వీకరించిన తేదీ నుండి దర్యాప్తు చేయని క్లెయిమ్‌ల కోసం మా సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్న్‌అరౌండ్ సమయం కేవలం 1.2 రోజులు మాత్రమే ఉందని తెలిపారు. ఇదే కాలంలో మొత్తం రూ.451 కోట్లు పైగా డెత్ క్లెయిమ్‌లను సెటిల్ చేసామని తెలిపారు. క్లెయిమ్ ఫర్ స్యూర్ కార్యక్రమం కింద అన్ని డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత ఒక రోజులో అర్హత ఉన్న క్లెయిమ్‌లను సెటిల్ చేస్తామని తాము హామీ ఇస్తున్నామని అన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, బిగ్ టీవీ సంయుక్త ఆధర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ వైద్య క్యాంపులో ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, కార్డియాలజీ, డెంటల్ వంటి సేవలందించారు. రోగులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.